TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి గొంతుక తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ
7095686969
ఎడిటర్ : గుండ రాజు
96763 33440




RNI: TELTEL12349
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : | సంచిక : 53 | 15- 5 - 2024 బుధవారం | పేజీలు : 6 | వెల.4/-

- జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు 1.91లక్షల దరఖాస్తులు
- ఏటా పెరుగుతున్న అప్లికేషన్లు



## ఐఐటీ చదువులపై
# పెరుగుతున్న ఆసక్తి

హైదరాబాద్, మే 14
ఐఐటీల్లో చదవాలన్న ఆసక్తి రానురాను అధికమవుతున్నది. ఇందుకు జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు వస్తున్న దరఖాస్తులే నిదర్శనం. ఈ ఏడాది అత్యధికంగా 1.91లక్షల దరఖాస్తులొచ్చాయి. నిరుడు 1.89 లక్షల దరఖాస్తులు రాగా, ఈ ఏడాది రెండువేలు అధికంగా దరఖాస్తు చేయడం విశేషం. జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలను ఈ నెల 26న నిర్వహించనున్న విషయం తెలిసిందే. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5 :30 గంటల వరకు రెండు సెషన్లలో ఈ పరీక్షలను నిర్వహిస్తారు. దేశవ్యాప్తంగా

మిగతా 2లో

## ఫోకస్ అంతా పరిపాలనపైనే : సీఎం రేవంత్‌రెడ్డి

- లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 13 ఎంపీ సీట్లు వస్తాయి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా



లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 13 ఎంపీ సీట్లు వస్తాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలు ముగిశాయని ఇక తన దృష్టి అంతా పరిపాలన పైనే అని తెలిపారు. తన ప్రపంచం అంతా తెలంగాణనే అని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడిన

మిగతా 2లో

## బీజేపీతో కాంగ్రెస్ డమ్మీ ఫైట్

- ఆ రెండు జాతీయ పార్టీలకు ముచ్చెమటలు పట్టించాం
- కేసీఆర్ బస్సుయాత్రతో తెలంగాణ రాజకీయాల్లో మలుపు
- మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



2లో..




## అవధులు లేని అనురాగాలకు మీ జంట కనువిందు.

- ప్రేమానురాగాలకు పెట్టింది పేరు మీ దాంపత్య జీవితం.
- ప్రజానేస్తం జర్నలిస్టు దిర్శిణం శంకర్ విమల దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో

ప్రజా పక్షాన నిరంతరం తన అక్షరాలతో ప్రజా సమస్యలను వెలికి తీస్తూ...ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా కొనసాగుతూ....సమాజంలో న్యాయం,సేవా,మార్పు,చైతన్యం రగిలించేందుకు ప్రత్యేక కథనాలతో అభిమానులను,పాఠకులను ఆకట్టుకుంటూ ఆదరభిమానాలు పొందుతున్న...మిత్రుడు,స్నేహశీలి,సోదర సమానులు,మంచి మనసున్న,యంగ్ జర్నలిస్టు మన సాక్షి గొంతుక రిపోర్టర్ దిర్శినం శంకర్ %డ%విమల దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు...అవధులు లేని ప్రేమానురాగాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని,ప్రత్యక్ష దైవం సూర్య భగవానుడి ఆశీస్సులతో మీ దాంపత్య జీవితం అనునిత్యం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని,భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించి సమాజానికి మీ వంతు కృషి చేస్తూ,మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నాం..జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అందుకోవాలని కోరుకుంటూనము.

..... ఇట్లు..,.......

శ్రేయోభిలాషి, మిత్రుడు, సీనియర్ జర్నలిస్ట్,
బాలు(SB)రాజమోని. రవీందర్ గౌడ్, మన సాక్షి గొంతుక,
తెలంగాణ బ్యూరో, గౌరీ శంకర్, ప్రజా గొంతుక రిపోటర్,
షాద్ నగర్ నియోజకవర్గం

# ఐఐటీ చదువులపై పెరుగుతున్న ఆసక్తి

మొదటిపేజీ తరువాయి

23 ఐఐటీల్లో సుమారు 17,385 సీట్లున్నాయి. వీటిల్లో 20 శాతం సీట్లను సూపర్‌న్యూమరరీ కోటాలో అమ్మాయిలకు రిజర్వు చేస్తారు. ఐఐటీల్లో చేరుతున్న వారిలో 65 శాతం అబ్బాయిలుండగా, కేవలం 35 శాతం అమ్మాయిలుంటున్నారు. ఐఐటీల్లో లభిస్తున్న ప్లేస్‌మెంట్స్, వేతన ప్యాకేజీలతో విద్యార్థులు ఐఐటీల పట్ల ఆసక్తిచూపుతున్నారు.

### 60వేల మంది ఐప్లై చేయలే..

జేఈఈ మెయిన్‌లో క్వాలిఫై అయనవారంతా జేఈఈ అడ్వాన్స్‌కు దరఖాస్తు చేయడం లేదు. తాజా గణాంకాలను పరిశీలిస్తే ఇదే అవగతమవుతున్నది. విద్యార్థుల్లో కొంత మంది జేఈఈ మెయిన్ వరకే పరిమితమవుతున్నారు. ఏటా జేఈఈ మెయిన్‌కు 14లక్షల మంది హాజరవుతున్నారు. వీరిలో నుంచి 2.5లక్షల మందికి జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు క్వాలిఫై అవుతున్నారు. కానీ దరఖాస్తులు అంతగా రావడంలేదు. ఏటా 90 వేల నుంచి 60 వేల మంది అభ్యర్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్‌ను సీరియస్‌గా తీసుకోవడంలేదు. 2022లో ఏకంగా 90వేల మంది అడ్వాన్స్‌డ్‌ను వదులుకోగా, నిరుడు 61వేల మంది, ఈ ఏడాది 59వేల మంది అడ్వాన్స్‌డ్ వైపే చూడలేదు. వీరు అసలు దరఖాస్తు కూడా చేయకపోవడం గమనార్హం. కొంత మంది 12వ తరగతిలో 75శాతం మార్కుల నిబంధన కారణంగా కొంత మంది వదులుకుంటుండగా, మరికొంత మంది జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష కఠినంగా ఉండటంతో తమ వల్లకాదని వదిలేస్తున్నారు. మరికొంత మంది ఎన్ఐటీల్లో సీట్లు వస్తే చాలని అంత వరకే పరిమితమవుతున్నారు.

# ఫోకస్ అంతా పరిపాలనపైనే : రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డివంద సంవత్సరాలకు కావాల్సిన ప్రణాళిక అందించడమే తన లక్ష్యమని తెలిపారు.మాజీ సీఎం కేసీఆర్ ఇష్టానుసారంగా జిల్లాలు ఏర్పాటు చేశారని మండిపడ్డారు. కోటి జనాభా ఉన్న హైదరాబాద్‌కి, ఒక్క నియోజకవర్గం ఉన్న వనపర్తిని ఒక జిల్లాగా ఏర్పాటు చేశారని చెప్పారు. మండలాలు, రెవెన్యూ డివిజన్లను క్రమబద్ధీకరణ చేయాలని.. ఆ తర్వాత జిల్లాల ఏర్పాటు ఉంటుందని స్పష్టం చేశారు. పాలమూరుపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అందుకే స్పెషల్‌గా పాలమూరు జిల్లా ఇరిగేషన్ ఆఫీసర్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు.

# తెలంగాణలో పోలింగ్ లెక్కలు తేలాయి

## భువనగిరి టాప్ – హైదరాబాద్ లీస్ట్

**హైదరాబాద్,**

పోలింగ్ ఎట్ 66.3 శాతం–2019 పోలింగ్ పర్సెంటేజి 62శాతమే–4శాతం అధికం3,32,16,348మంది లో 2,20,24,806 మంది ఓటు నమోదుభువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో 76.78శాతంహైదరాబాద్ పార్లమెంట్ స్థానంలో 48.48శాతం అత్యల్ప ఓటింగ్అత్యధికంగా నర్సాపూర్ అసెంబ్లి సెగ్మెంట్‌లో 84.25శాతంమలక్‌పేట్ అసెంబ్లి సెగ్మెంట్ పరిధిలో కేవలం 42.76శాతంతో అత్యల్ప పోలింగ్–ఓటర్లకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన సీఈవో వికాస్‌రాజ్

తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ 66.3శాతంగా నమోదైంది. ఎన్నికల సంఘం మంగళవారంనాడు రాత్రి తుది పోలింగ్ శాతాన్ని అధికారికంగా వెల్లడించింది. తొలుత పోలింగ్ రోజున ట్రెండ్స్‌ను అంచనా వేసిన ఈసీ 70శాతం దాటనుందని అంచనా వేసినప్పటికీ సమయం పొడిగించిన నేపథ్యంలో 6 గంటల తర్వాత పెద్దగా ఓట్లు పోల్ కాలేదు. దీంతో తుది పోలింగ్ శాతం 66.3శాతానికి పరిమితమైంది. అయితే 2019లోక్‌సభ ఎన్నికల్లో నమోదైన 62.77శాతాన్ని అధిగమించడం విశేషం.

.17లోక్‌సభ నియోజకవర్గాలలో 3,32,16,348మంది ఓటర్లకుగానూ 2,20,24,806మంది ఓటర్లు ఓటేశారు. ఇది మొత్తంగా 66.3శాతానికి చేరుకుంది. 2,18,14,035 మంది ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని నేరుగా ఓటేయగా, 2,10,771మంది పోస్టల్ బ్యాలెట్, హెూంఓటింగ్ విధానంలో పోలింగ్‌లో పాల్గొన్నారు. అత్యధికంగా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో 76.78శాతం పోలింగ్ జరగ్గా, హైదరాబాద్‌లో 48.48శాతం అత్యల్ప ఓటింగ్ నమోదైంది.

### నియోజకవర్గాల వారీగా పోలింగ్ శాతం

ఆదిలాబాద్ 74.03భువనగిరి 76.78చేవెళ్ల 56.50హైదరాబాద్ 48.48కరీంనగర్ 72.54ఖమ్మం 76.09మహబూబాబాద్ 71.85మహబూబ్‌నగర్ 72.43మల్కాజ్‌గిరి 50.78మెదక్ 75.09నాగర్‌కర్నూలు 69.46నల్గొండ 74.02నిజామాబాద్ 71.92పెద్దపల్లి 67.87సికింద్రాబాద్ 49.04వరంగల్ 68.86జహీరాబాద్ 74.63నర్సాపూర్ అసెంబ్లి%ు% సెగ్మెంట్‌లో 84.25శాతం పోలింగ్ నమోదై మొదటి స్థానంలో నిల్చింది.

మలక్‌పేట్ అసెంబ్లి సెగ్మెంట్ పరిధిలో కేవలం 42.76శాతంతో అత్యల్ప పోలింగ్ శాతం నమోదైంది. ఇక ఓటర్లు ఎక్కువగా ఓటింగ్‌లో పాల్గొన్న పెద్ద నియోజకవర్గంగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానం నిలిచి 3,85,149మంది ఓటర్లు ఇక్కడ ఓటేశారు.

అత్యల్ప సంఖ్యలో ఓటర్లు భద్రాచలం నియోజకవర్గంలో 1,05,383 మంది పోలింగ్‌లో పాల్గొని ఓటేశారు. అయితే ఎండ తీవ్రత, వరుస సెలవులు ఉన్నప్పటికీ ఎన్నికల సిబ్బంది, ఎన్నికల సంఘం తీసుకున్న చర్యల కారణంగానే హైదరాబాద్ మినహా రాష్ట్రమంతటా పోలింగ్ సంతృప్తికర స్థాయిలోనే జరిగిందని సీఈవో వికాస్‌రాజ్ పేర్కొన్నారు. ఎన్నికల సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. ఓటింగ్‌లో పాల్గొన్న ఓటర్లకు, సిబ్బందికి, అన్ని వర్గాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సీసీటీవీ పర్యవేక్షణలో ఈవీఎంలను భద్రపర్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో వచ్చే నెల 4న రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 34 కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు జరుగుతందని తెలిపారు.

తెలంగాణలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ శాతం 65.67శాతానికి పెరిగింది. తుది పోలింగ్ వివరాలను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ వెల్లడించారు. అత్యధికంగా భువనగిరిలో 76.78శాతం పోలింగ్ నమోదైందని.. అత్యల్పంగా హైదరాబాద్‌లో 48.48శాతం నమోదైనట్లు ప్రకటించారు. నర్సాపూర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో అత్యధికంగా 84.25శాతం, మలక్‌పేట అసెంబ్లీ సెగ్మెంట్‌లో అత్యల్పంగా 42.76శాతం నమోదైందని చెప్పారు. 2019 లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే 3శాతం పోలింగ్ పెరిగిందన్నారు.

జూన్ 4న 34 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపును నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్‌లో 74.03శాతం, చేవెళ్లలో 56.40, కరీంనగర్‌లో 72.54, ఖమ్మంలో 76.09శాతం, మహబూబాబాద్‌లో 72.43శాతం, మల్కాజ్‌గిరిలో 50.78శాతం, మెదక్‌లో 75.09శాతం, నాగర్ కర్నూల్‌లో 69.46శాతం, నల్గొండలో 74.02శాతం, నిజామాబాద్‌లో 71.92శాతం, పెద్దపల్లిలో 67.87శాతం, సికింద్రాబాద్‌లో 49.04శాతం, వరంగల్‌లో 68.86శాతం, జహీరాబాద్‌లో 74.63శాతం పోలింగ్ నమోదైందని సీఈవో వికాస్ రాజ్ వివరించారు. ఇక కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో 51.61శాతం పోలింగ్ నమోదైందని వెల్లడించారు

# కవితకు 20వ తేదీ వరకు కస్టడీ పొడిగింపు



మద్యం పాలసీ కేసులో తీహార్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం మంగళవారం పొడిగించింది. మే 20వ తేదీ వరకు ఆమె రిమాండ్‌ను పొడిగించింది. ఈడీ అధికారులు కవితను వర్చువల్‌గా కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసుకు సంబంధించి 8వేల పేజీల సప్లిమెంటరీ ఛార్జిషీటును దాఖలు చేశారు. చార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకోవడంపై మే 20న విచారణ జరగనుంది. ఈడీ కేసులో నేటితో ఆమె జ్యుడీషియల్ రిమాండ్ ముగిసింది. మద్యం పాలసీ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని కాబట్టి ఆమె రిమాండ్‌ను పొడిగించాలని ఈడీ కోర్టుకు విజ్ఞప్తి చేసింది.

# బీజేపీతో కాంగ్రెస్ డమ్మీ ఫైట్

**రాజన్న సిరిసిల్ల, మే 14**

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు బీఆర్ఎస్ ముచ్చెమటలు పట్టించిందని బీఆర్ఎస్ అధ్యక్షుడు కే తారకరామారావు పేర్కొన్నారు. కేంద్రంలో ఎన్డీయే, ఇండియా కూటములు అధికారంలోకి వచ్చే అవకాశం లేదని, ప్రాంతీయ పార్టీల హవా కొనసాగబోతున్నదని చెప్పారు. బీఆర్ఎస్, వైఎస్సార్సీపీ, బిజూ జనతాదళ్ లాంటి పార్టీలు, ప్రాంతీయశక్తులే రేపు నిర్ణయాత్మకమైన పాత్ర పోషిస్తాయని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం ఆయన రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణభవన్‌లో పార్లమెంటు ఎన్నికల పోలింగ్ సరళిపై కార్యకర్తలు, నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో కష్టపడ్డ కార్యకర్తలు, నాయకులను అభినందించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్, నిజామాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి తదితర నియోజకవర్గాల్లో బలహీనమైన డమ్మీ అభ్యర్థులను నిలబెట్టిందని పేర్కొన్నారు. జీవన్‌రెడ్డి కరీంనగర్ నుంచి పోటీ చేస్తానంటే, బలవంతంగా నిజామాబాద్‌లో నిలబెట్టిందని, ఎవరికీ తెలియని వ్యక్తిని కరీంనగర్‌లో నిలబెట్టిందని, సికింద్రాబాద్ అభ్యర్థి కనీసం ఎన్నికల ప్రచారం కూడా చేయలేదని, మల్కాజిగిరిలో ఆ ప్రాంత ప్రజలకు పరిచయమే లేని అభ్యర్థిని నిలబెట్టిందని వివరించారు.

### మంచి ఫలితాలు సాధిస్తాం

లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ క్యాడర్, నాయకులు సమన్వయంతో చేసిన కృషి వల్ల తప్పకుండా మంచి ఫలితాలు సాధిస్తామని, అత్యధిక సీట్లు సాధించిన పార్టీగా బీఆర్ఎస్ నిలబడబోతున్నదని కేటీఆర్ ధీమా వ్యక్తంచేశారు. కొన్ని స్థానాల్లో కాంగ్రెస్, మరికొన్ని స్థానాల్లో బీజేపీ తమకు ప్రత్యర్థులుగా ఉన్నా అన్ని స్థానాల్లో దీటుగా పోటీనిచ్చింది బీఆర్ఎస్ పార్టీయేనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నుంచి కొంతమందిని గుంజుకున్నా తమ క్యాడర్ మాత్రం బలంగా నిలదొక్కుకుని పార్లమెంటు ఎన్నికల్లో అద్భుతమైన పోరాట పటిమను ప్రదర్శించిందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో పడ్డ కష్టం రేపు జరగబోయే జిల్లా పరిషత్, మండల పరిషత్, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు పునాదిరాయి అవుతుందని కార్యకర్తలకు భరోసా కల్పించారు. తెలంగాణ ప్రయోజనాలకు, రాష్ట్ర అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామరక్ష అన్నది రాష్ట్ర ప్రజలకు అర్థమైందని పేర్కొన్నారు. ఐదు నెలల పాలనలో ఎక్కడా లేని ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందన్న గ్యారెంటీ లేదని పేర్కొన్నారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ బుద్ధి తెచ్చుకుని ఇచ్చిన హామీలను అమలు చెయ్యకపోతే ప్రజా క్షేత్రంలో ధారుణమైన పరాభవం ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.

### టైంపాస్ ప్రభుత్వం

రాష్ట్రంలో ఐదు నెలలు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ టైంపాస్‌గా ప్రభుత్వాన్ని నడిపిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. ప్రజల సమస్యలు, అవసరాల పట్ల అవగాహన లేకుండా చిల్లర మల్లర అంశాలు తీసుకున్నదని మండిపడ్డారు. కొన్ని రోజులు మేడిగడ్డపై, కొన్ని రోజులు శ్వేతపత్రాలు, కొన్ని రోజులు ఫోన్‌ట్యాపింగ్ అంటూ టైంపాస్ చేస్తూ రకరకాలుగా ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రయత్నించిందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులను, కొత్త జిల్లాలను రద్దు చేయడం ద్వారా కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలన్న కుట్రలు పన్నుతున్నదని విమర్శించారు. చిల్లర రాజకీయాలతో కాంగ్రెస్‌పై ప్రజల్లో విముఖత ఏర్పడి, ప్రభుత్వం పట్ల వ్యతిరేకతను పెంచిందని చెప్పారు. బీజేపీపై కూడా ప్రజలు పెద్దగా సానుకూలంగా లేరని స్పష్టం చేశారు. రాష్ట్రం నుంచి నలుగురు ఎంపీలను గెలిపించినా తెలంగాణకు ఏమీ ఇవ్వకపోవడం, పెరిగిన పెట్రోలు, డీజిల్, నిత్యావసర వస్తువులు, సిలిండర్ ధరలు కారణంగా బీజేపీపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని విశ్లేషించారు.

### బలహీనవర్గాలకు న్యాయం చేసిన బీఆర్ఎస్

17 పార్లమెంట్ స్థానాల్లో 12 జనరల్ సీట్లుంటే, అందులో 50% సీట్లు బీసీ అభ్యర్థులకు కేటాయించిన పార్టీ బీఆర్ఎస్ అని కేటీఆర్ తెలిపారు. అత్యధికంగా సీట్లు ఇచ్చి బలహీనవర్గాలకు బీఆర్ఎస్ న్యాయం చేసిందని చెప్పారు. సీనియర్ నాయకులు, పార్టీతో, ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్న నాయకులకు తాము టికెట్లు ఇచ్చామని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీలు పారాచూట్ లీడర్లకు, బీఆర్ఎస్ నుంచి ఎత్తుకెళ్లినవారికి టికెట్లు ఇచ్చాయని దుయ్యబట్టారు. దాదాపు ఏడుగురు బీజేపీ అభ్యర్థులు, నలుగురు కాంగ్రెస్ అభ్యర్థులు బీఆర్ఎస్ నుంచి వెళ్లిపోయినవారేనని చెప్పారు. కాంగ్రెస్ నిలబెట్టిన అభ్యర్థుల పట్ల సొంత పార్టీలోనే విముఖత వ్యక్తమైందని పేర్కొన్నారు. తమ అభ్యర్థుల పట్ల సానుకూలత, ఆ పార్టీ అభ్యర్థుల పట్ల వ్యతిరేకత కనిపించిందని చెప్పారు. నెల క్రితం బీఆర్ఎస్‌కు ఒక్క సీటు రాదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారని, కానీ, నెలరోజుల్లోనే జాతీయ పార్టీలకు ముచ్చెమటలు తెప్పించిన ఘనత గులాబీ సైనికులదేనని స్పష్టంచేశారు. సమావేశంలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

### మలుపు తిప్పిన కేసీఆర్ బస్సుయాత్ర

రాజకీయ స్వార్థపరుల కుట్రలు, కుతంత్రాలు, దాడులను తిప్పికొడుతూ మొక్కవోని ధైర్యంతో ముందుకుసాగామని, కేసీఆర్ బస్సుయాత్ర రాష్ట్ర రాజకీయాలను ఒక మలుపు తిప్పిందని కేటీఆర్ పేర్కొన్నారు. బస్సుయాత్రతో రెండు జాతీయ పార్టీలు దిగిరాక తప్పలేదని, కాంగ్రెస్, బీజేపీల నాయకత్వం తెలంగాణ చుట్టూ గింగిరాలు కొట్టేలా చేసిందని చెప్పారు. కేసీఆర్ బస్సుయాత్ర ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం నింపిందని పేర్కొన్నారు. రెండు జాతీయ పార్టీలకు ముచ్చెమటలు పట్టించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని చెప్పారు.

TELTEL12349
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక


# రామంతపూర్ సాయి కృష్ణ కాలనీ మెయిన్ రోడ్ యాక్సిడెంట్ అడ్డా







**మనసాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి కాప్రా**

రామంతపూర్ సాయి కృష్ణ కాలనీ మెయిన్ రోడ్డు మీద వచ్చే పోయే వాహనదారులకి మరియు సాయి కృష్ణ కాలనీ నుంచి వచ్చే వాహనదారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు ముఖ్యంగా మూడు రోడ్లు జంక్షన్ కలిసి ఉండటం అదేవిధంగా రామంతపూర్ వెహికల్స్ గాని అక్కడ నుంచి రావడం మరియు సాయి కృష్ణ నుంచి వెహికల్స్ రావడం జరుగుతుంది. అదేవిధంగా మెయిన్ రోడ్డు పైన సేఫ్టీ రాడ్స్ గాని మరి ఇతర ఇతర రోడ్డుపైన డివైడర్స్ గాని లేకపోవడం అదేవిధంగా రామంతపూర్ నుంచి వచ్చేటోళ్లు కాలనీ నుంచి వచ్చేటోళ్లు వాహనదారులు రోడ్డుమీద ఢీకొట్టడం వల్ల చాలా ప్రమాదాలకి వాహనదారులు గురవుతున్నారు అదేవిధంగా కాలనీవాసులు కూడా చాలా ఇబ్బందులు గురవుతున్నారు మరియు జిహెచ్ఎంసి అధికారులకు కమిషనర్ గారికి డివైడర్ పెట్టమని మరియు రోడ్డు మీద రెండు సైడ్లు స్పీడ్ బ్రేకర్ నిర్మించాలని జిహెచ్ఎంసి కమిషనర్ గారికి మరి కోరడం జరిగింది సాయి కృష్ణ కాలనీ తరఫున వెంటనే జిహెచ్ఎంసి అధికారులు స్పందించి డివైడర్లు రోడ్డు మీద పెట్టాలి రోడ్డు విరువైపులా స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలి కాలనీవాసులు కోరడం జరిగింది కాలనీవాసులు, భూ రాడి బాలకృష్ణ, అడ్వకేట్ రాజశేఖర్ యాదవ్, రఫీక్, ఏ శ్రీనివాస్, బాలకృష్ణ, కార్తీక్, శ్యామ్ ,పరమేష్ ,చారి, బాలరాజు, నాగరాజు ,మోహన్, సంతోష్, షరీఫ్, అంజి

## ఉద్యమ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



**మన సాక్షి న్యూస్ ప్రతినిధి కాప్రా**

రామాంతపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకుడు మధుసూదన్ రెడ్డి గతకొంతకాలంగా సైనస్ సమస్యతో బాధపడుతూఉన్నాడు బిఆర్ఎస్ నాయకుడు గంధం నాగేశ్వరావు ద్వార సమస్యను ఎమ్మెల్యే తెలపగా,విషయం తెలిసినవెంటనే హాస్పిటల్ కి వెళ్ళి అతని ఆరోగ్యపరిస్థి తెలుసుకుని,మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ కు తెలిపారు,హాస్పిటల్ కి సంబందించి వైద్య కర్చులను ఎమ్మెల్యే గారే చూసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమము లో ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరావు ,శ్రీనివాస్ రెడ్డి ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి ,రమేష్ ,ప్రశాంత్ బూరాడ బాలకృష్ణ ,తదితరులు పాల్గోన్నారు .....

## కార్యకర్తల సేవలు వేలకట్టలేనివి

### ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్



**ప్రజా మన సాక్షి గొంతుక మే 14 ప్రతినిధి సిరం దాస్ వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ**

దేవరకొండ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలిపించేందుకు రేయింబవళ్ళు కృషిచేసిన కాంగ్రెస్, సిపిఐ, సీపీఎం మరియు టిజేఎస్ నాయకులు,కార్యకర్తలకు మరియు ఓటేసిన ఓటర్లందరికి ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ లి ధన్యవాదములు తెలిపారు. ఎంపి అభ్యర్థి గెలుపు కోసం శ్రమించిన కార్యకర్తల సేవలు వేలకట్టలేనివి, అంకితభావంతో మీరు పడిన కష్టం అందరికీ స్ఫూర్తిదాయకం అని ఎమ్మెల్యే లిశ్రీ బాలు నాయక్ అన్నారు.

## అత్యుత్తమ ప్రతిభను కనపర్చిన పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు




**కీసర 14 మే (మన సాక్షి గొంతుక)**

మేడ్చల్ జిల్లా, కీసరలోని, పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ 2023-24 విద్యా సంవత్సరం గాను పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 100% శాతం ఉత్తీర్ణత సాధించారని పల్లవి స్కూల్ డైరెక్టర్ సుశీల్ కుమార్ తెలిపారు. మంగళవారం కీసర పల్లవి స్కూల్లో జరిగిన మీడియా సమావేశంలో డైరెక్టర్ సుశీల్ కుమార్ మాట్లాడుతూ... 2014 లో స్థాపించిన పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ఫలితాలు ప్రతి సంవత్సరం పెరుగుతూ వచ్చాయని అన్నారు. ఈ విద్యా సంవత్సరం స్కూల్ టాపర్ గా ఎమ్. పునీత్ 97.2%, సెకండ్ టాపర్ గా ఎమ్. యుగాల 95.6%, సాయి సుభాష్ 91.4 గా నిలిచారు. %ూ%1 గ్రేడ్ 90% శాతం వచ్చిన విద్యార్థులు 70 మంది ఉన్నారు. ఇద్దరు విద్యార్థులు మ్యాథమెటిక్స్ లో 100% కు 100% శాతం మార్కులు సాధించారు. ప్రతి సంవత్సరం విద్యార్థులు ప్రగతి సాధిస్తూ, మంచి మార్కులు తెచ్చుకుంటున్నారు. విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారు కదా... అని చదువు మీదే శ్రద్ధ ఉండే విధంగా నాలుగు గోడల మధ్య ఉంచి చదివించాలి అనే కాకుండా, వాళ్లకి చదువుతోపాటు ఆటల్లో మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా అన్ని తరగతుల వారితో పాటు పాల్గొనే విధంగా అన్నిటిపై శ్రద్ధ తీసుకుని, మంచి ఉత్తీర్ణతకు సహకరించిన ప్రిన్సిపల్ శ్రీలత చేన్నప్రగడకు, ఉపాధ్యాయులకు అదేవిధంగా మాకు సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వెలి జర్ల - పాపిరెడ్డి గూడ రహదారిలో రోడ్డు ప్రమాదం

**కోళ్ల వెహికల్ ద్విచక్ర వాహనం ఢీ... బైక్ పైన ఉన్న వ్యక్తి పరిస్థితి విషమం.**




**మన సాక్షి గొంతుక/షాద్ నగర్ ప్రతినిధి:-**

ఫరూఖ్ నగర్ మండలం వెలి జర్ల - పాపి రెడ్డి గూడెం రహదారి లో అరె గూడెం మైసమ్మ గుడి సమీపంలో మహీంద్రా వెహికల్ కోళ్ల లోడ్ తో పాపిరెడ్డి గూడవైపు వెళుతున్న తరుణంలో పాపిరెడ్డి గూడెం నుండి వెలి జర్ల వైపు వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో బైక్ పై ప్రయాణిస్తున్న భాను ప్రకాష్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సహకారంతో శంషాబాద్ ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉందని కుటుంబీకులు పేర్కొన్నారు. ప్రస్తుతం కోమలో ఉన్నట్టు సమాచారం అందించారు. క్షతగాత్రుడు పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.

## కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు..

### - ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్



**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి, జిల్లపల్లి నరేందర్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపారు.చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచిన చేవెళ్ల పార్లమెంట్,మండల్ ప్రజలకు నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎంతగానో కృషి చేసిన పార్టీ అనుబంధ సంఘాలు యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ, బ్లాక్ కాంగ్రెస్ తదితర సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కష్టపడిన ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు..

## ఒక్క ఓటు దేశ భవిష్యత్తును నిలబెడుతుంది

### - కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు..

### - మహమ్మద్ ఇబ్రహీం



**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**

ఒక్క ఓటు దేశ భవిష్యత్తును నిలబెడుతుంది పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి షాద్నగర్ నియోజకవర్గం కేశపేట మండలం పార్లమెంటు ఎన్నికల ఇంచార్జ్ మహమ్మద్ ఇబ్రహీం కృతజ్ఞతలు తెలిపారు. మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచిన కేశంపేట్ మండల్ ప్రజలకు నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన పార్టీ అనుబంధ సంఘాల మరియు యువతి యువకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కష్టపడిన ప్రతి ఒక కార్యకర్తలు భవిష్యత్తులో తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు..



భువనగిరిలోని అరోరా కాలేజీ ప్రాంగణంలో ఈవీఎం స్ట్రాంగ్ రూంలను కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు జనగామ నియోజకవర్గ సమన్వయ కర్త కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి మంగళవారం పరిశీలించారు.వారి వెంట అభిగౌడ్,చెంచారపు బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

# స్ట్రాంగ్ రూమ్ లకు చేరిన ఈ.వీ.ఎం లు.

**పరిశీలకులు,ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లకు సీల్.**
**సీ.సీ కెమెరాల ద్వారా అనుక్షణం పర్యవేక్షణ..సాయుధ బలగాల పహారా.**
**144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలు.**



మన సాక్షి గొంతుక/వృశ్యగారెడ్డి జిల్లా బ్యూరో

చేవెళ్ళ పార్లమెంటు నియోజక వర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రశాంత వాతావరణం నడుమ సాఫీగా పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం, కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం)ను ఓట్ల లెక్కింపు కేంద్రమైన చేవెళ్ళ మండలం గొల్లపల్లి గ్రామంలోని బండారి శ్రీనివాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లకు చేర్చారు.ఆయా సెగ్మెంట్ల నుండి తరలించిన ఈవీఎంలను జాగ్రత్తగా సరి చూసుకుని,ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా వాటిని స్ట్రాంగ్ రూంలలో నియోజకవర్గాల వారీగా క్రమపద్ధతిలో అమర్చారు.ఈ సందర్భంగా మంగళవారం ఉదయం ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేందర్ కుమార్ కటారియాతో పాటు, అభ్యర్థులు వారి ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లకు సీల్ వేశారు.చేవెళ్ళ పార్లమెంటు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక , వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, వికారాబాద్ అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ సేన్హాలు ఈవీఎంల భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.ఎలాంటి గందరగోళం,లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సాయుధ బలగాలతో పహారా ఏర్పాటు చేశారు.ఎలాంటి అనుమానాలకు తావులేకుండా స్ట్రాంగ్ రూంలతో పాటు వాటి పరిసరాలను అనుక్షణం పరిశీలించేందుకు వీలుగా సీ.సీ కెమెరాలను అమర్చి, మానిటర్ల ద్వారా పర్యవేక్షణ జరిపిస్తున్నారు.కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలులోకి తెస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి ఇతరులెవరూ లోనికి వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.కలెక్టర్ శశాంక ప్రతి కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్ లను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అధికారులకు సూచనలు చేశారు.జూన్ 4న చేపట్టనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరపాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది రాకపోకలకు, అభ్యర్థులు, ఏజెంట్ల రాకపోకల కోసం వేర్వేరు మార్గాలతో బారికేడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, కౌంటింగ్ టేబుల్స్, ఇతర అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. కలెక్టర్ వెంట వికారాబాద్ అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, సహాయ రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు...

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



సోమవారం రాత్రి 8 గంటల 30 ని.ల సమయం లో జనగామ పాలకేంద్రం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మునుకుంట్ల రవి(37) వ్యక్తి మృతి చెందాడు.జనగామ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని పాల కేంద్రం సమీపంలో నివాసం ఉంటున్న రవి ఓ ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ తన పని ముగించుకొని ఇంటికి వెళుతున్న క్రమంలో సోషల్ వెల్ఫేర్ స్కూల్ వద్ద తన స్ప్లెండర్ ప్లస్ బైక్ మీద వస్తుండగా హనుమాన్ గుడి ఎదురుగా రాగానే యశ్వంతాపురం నుండి జనగామ కి వస్తున్న టాటా కార్ ఢీకొట్టింది.దాంతో రవి తలకు బలమైన రక్తగాయం కావడం ఏరియా ఆసుపత్రికి తీసుకుపోతున్న క్రమంలో మృతి చెందినట్లు తెలిపారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**మృతురాలి కుటుంబానికి అండగా కోదూరు శివకుమార్ గౌడ్**



మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలో యాట వెంకటమ్మ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియల గాను 5000 రూపాయలు కోదూరు శివకుమార్ గౌడ్ ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వడ్ల నరసయ్య, బిక్షపతి ,పిట్టల బాలరాజు, యాట సత్తయ్య, కురాము వెంకటయ్య, గొట్టి రవి, కొంక కనకయ్య, శ్రీకాంత్, . యాట బిక్షపతి. తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరికి ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు.

**మరియు అభినందనలు తెలిపిన గొట్టిముక్కల వెంకటేశ్వర రావు కూకట్పల్లి...**

మన సాక్షి గొంతుక /కూకట్పల్లి/ప్రతినిధి విఠల్..



మల్కాజ్గిరి పార్లమెంట్,చేవెళ్ల పార్లమెంట్, కూకట్పల్లినియోజకవర్గం. మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం,ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అభిమానులకు, నాయకులకు కార్యకర్తలకు 2024 సార్వత్రిక ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్న ప్రతిఒక్కరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలిపిన గొట్టిముక్కల వెంకటేశ్వర రావు.కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి,శ్రీ గొట్టిముక్కల వెంకటేశ్వర రావు.కృతజ్ఞతలు తెలిపారు.చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి.చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచిన చేవెళ్ల పార్లమెంట్,121డివిజన్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎంతగానో కృషి చేసిన యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ కాంగ్రెస్ తదితర సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కష్టపడిన ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు..

## 20 లక్షల వైద్యం ఉచితంగా అందించిన పల్లా



మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట :

చేతిలో చిల్లి గవ్వలేదు..కనీసం హాస్పిటల్ ఖర్చులకు కూడా డబ్బులు లేవు. అయితేనేం మన రాజేశ్వర్రుడు న్నాడు కధా అనే ధీమా వారిలో ఉంది. మెదడుకు సంబంధించిన వ్యాధితో జనగామ నియోజవర్గ పరిధి బచ్చన్నపేట గ్రామానికి చెందిన ఓ నిరుపేద దళిత బిడ్డ కొన్నేళ్లుగా బాధ పడుతున్నాడు. విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాడు. వివరాలు తెలుసుకున్న పల్లా ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే బాధితుడిని నీలిమ హాస్పిటల్ తీసుకెళ్లమని పురమాయించారు. సమాచారం అందుకున్న సిబ్బంది ఆ దళిత బిడ్డకు అన్ని రకాల పరీక్షలను ఉచితంగా చేశారు. దాదాపు రూ.20 లక్షల ఖర్చు అయ్యే బ్రెయిన్ సర్జరీని నీలిమ హాస్పిటల్ వైద్యులు ఉచితంగా అందజేశారు. దీంతో బాధిత కుటుంబం ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే సార్ ఆ రాజరాజేశ్వ రుడి లెక్క ఆదుకున్నాడని, వారికి తమ కుటుంబం రుణపడి ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, షబ్బీర్, జావిద్, అనిల్ ,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కంటికి రెప్పల కార్యకర్తలను కాపాడుకుంటాం

**- కష్టపడిన కార్యకర్తల సేవలు మరువలేనివి**
**- కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల నాగుల వెంకట చారి**

మన సాక్షి గొంతుక ప్రతినిధి/బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం కట్కూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల నాగుల వెంకట చారి పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు. జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశాల మేరకు భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కి మద్దతుగా నిలబడి గెలుపు కొరకు అహర్నిశలు కృషి చేసిన పార్టీ కార్యకర్తలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఒక్క ఓటు దేశ భవిష్యత్తును, తలరాతను నిలబెడుతుందని అన్నారు. ముఖ్యంగా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండలం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచిన మండల ప్రజలకు నాయకులకు, కార్యకర్తలకు, ముఖ్య నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన పార్టీ అనుబంధ సంఘాలకు మరియు యువతి,యువకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కష్టపడిన ప్రతి ఒక కార్యకర్తలు భవిష్యత్తులో తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు.

## ఈటెల రాజేందర్ కి, శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి నాయకులు



ఘట్కేసర్ 14 మే (మన సాక్షి గొంతుక)

కాబోయే మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి సభ్యుడు ఈటెల రాజేందర్ ని కలిసి ముందుగా శుభాకాంక్షలు తెలియజేసిన ఘట్కేసర్ ఉమ్మడి మండలం బిజెపి నాయకులు.మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ ఉమ్మడి మండలం, మేడ్చల్ నియోజకవర్గం బిజెపి శాసనసభ కంటెస్టెడ్ అభ్యర్థి ఘట్కేసర్ మండలం ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు గొంగోళ్ళ బాలేష్, భాణావతి, శివకుమార్ నాయక్, గుండె నరేష్, వీరారెడ్డి, కృష్ణ గౌడ్, సత్యనారాయణ రెడ్డి, భార్గవ్, శివ సాయి, దాసరపు బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



# మెట్రోను అమ్ముకుంటే అమ్ముకోనీ.. మనమేం చేస్తం!

**ఎల్అండ్‌టీ తన ఆస్తిని అమ్ముకుంటే మేం చేసేదేముంటది?: సీఎం**
**వారి ఆస్తిని వాళ్లెప్పుడైనా అమ్ముకోవచ్చు**
**రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లపై దృష్టి**
**కరెంటు సమస్యలపై బద్నాం చేస్తున్నరు**
**జిల్లాలను పునర్వ్యవస్థీకరించి తీరుతం**
**అఖిలపక్షంతో చర్చించాకే ధరణిపై నిర్ణయం**
**హైదరాబాద్ తరహాలో వరంగల్ అభివృద్ధి**
**మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్, మే 14

కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఫ్రీబస్ పథకంతో మెట్రో ఆదాయానికి గండిపడుతున్నదని, ఇది ఇలాగే కొనసాగితే నిర్వహణ కష్టమని, కాబట్టి ఈ ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతల నుంచి తప్పుకుంటామంటూ ఎల్అండ్‌టీ సంస్థ ప్రెసిడెంట్, సీఎఫ్‌వో ఆర్ శంకర్‌రామన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తేలిగ్గా తీసుకున్నారు. మెట్రోను అమ్ముకోవాలంటే అమ్ముకోవచ్చని, వారి ఆస్తిని వారు అమ్ముకుంటామంటే అడ్డుకునేందుకు తామెవరిమని ప్రశ్నించారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మీడియాతో సీఎం చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ముచ్చటించారు. కరెంట్ విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చేందుకు బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఒక మెకానిజం ఏర్పాటు చేశారని ఆరోపించారు. కరెంట్ విషయంలో కావాలనే కొందరు అధికారులు తప్పుడు విధానాలు అవలంబిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఎన్నికల్లో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని చూశారని, కొందరిని గుర్తించి కేసులు కూడా నమోదు చేసినట్టు చెప్పారు.

కోడ్ ముగిసిన వెంటనే కొత్త వీసీలు
ఎన్నికలు, రాజకీయాలు ముగిశాయని, ఇకపై తమ దృష్టి మొత్తం పాలనపైనే పెడతామని స్పష్టం చేశారు. బుధవారం నుంచి సచివాలయానికి వెళ్తానని, విద్య, వైద్యం, వ్యవసాయంపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరిస్తామని తెలిపారు. ఇక నుంచి రాజకీయ విమర్శలను పట్టించుకోబోనని, పరిపాలనపైనే పూర్తిగా దృష్టి కేంద్రీకరిస్తానని స్పష్టం చేశారు. తొలుత రైతుల రుణమాఫీపై దృష్టి పెట్టనున్నట్టు చెప్పారు. అందుకోసం ఎఫ్ఆర్‌బీఎం పరిధిలోనే రుణం తీసుకుంటామని, బ్యాంకులకు ప్రభుత్వం కౌంటర్ గ్యారెంటీ ఇచ్చి రుణం బదిలీ చేసుకుంటుందని తెలిపారు. ధరణిపై కమిటీ రిపోర్టు ఆధారంగా ముందుకు వెళ్తామని, అసెంబ్లీలో చర్చించకుండా ఏ నిర్ణయమూ తీసుకోబోమని స్పష్టం చేశారు. అఖిలపక్షంతో చర్చించాకే పాలసీలపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. రైతులకు పెట్టుబడి, పంటలకు గిట్టుబాటు ధర దక్కేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యాసంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో స్కూళ్లు, ఫీజులపై దృష్టి సారిస్తామని, హాస్టళ్లలో సన్నబియ్యం ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే యూనివర్సిటీలకు కొత్త వీసీలను నియమిస్తామని తెలిపారు.

రేషన్‌షాపుల్లో సన్నబియ్యం.. 9 రకాల వస్తువులు
రైతుల పంటలను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి తకువ ధరకు రేషన్‌షాపుల్లో పేదలకు అందించే ఆలోచన చేస్తున్నట్టు రేవంత్‌రెడ్డి తెలిపారు. రేషన్‌షాపులను గత ప్రభుత్వం బియ్యానికి మాత్రమే పరిమితం చేసిందని, ఇక పై రైతుల నుంచి కొనుగోలు చేసి 9 రకాల వస్తువులను పంపిణీ చేస్తామని వివరించారు. సన్నబియ్యం కూడా ఇస్తామని తెలిపారు. తడిసిన ధాన్యం కొనుగోలుకు వెంటనే చర్యలు తీసుకుంటామని, కొనుగోలు కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా ఉం టే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యూటీ ముగిసిన అధ్యాయం
హైదరాబాద్ కేంద్ర పాలిత ప్రాంతం అనేది ముగిసిన అధ్యాయమని సీఎం స్పష్టం చేశారు. నగరం యూటీ అవుతుందని ఎవరైనా ప్రచా రం చేస్తే అది తెలివి తక్కువ తనమే అవుతుందని మండిపడ్డారు.వరంగల్‌ను హైదరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్‌ను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. హుస్సేన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌కు గోదావరి జలాలు నిత్యం వచ్చేలా చేస్తామని వివరించారు. ఫార్మాసిటీలను విస్తరిస్తామని, ఫార్మా కంపెనీలన్నీ ఒకే దగ్గర ఉంటే సిటీ విడిచి పెట్టి వెళ్లాల్సిన అవసరం ఉండదని పేర్కొన్నారు. మూసీని ఒక ఆదాయ వనరుగా వాడుకుంటామని రేవంత్ చెప్పారు.

జిల్లాలను పునర్వ్యవస్థీకరిస్తాం
జిల్లాల పునర్వ్యవస్థీకరణ విషయంలో ముందుకే వెళ్తామని, అంతకంటే ముందు మం డలాలు, రెవెన్యూ డివిజన్లను క్రమబద్ధీకరిస్తామని రేవంత్ పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇష్టారాజ్యంగా జిల్లాలను ఏర్పాటు చేసిందని విమర్శించారు. కోటి జనాభా ఉన్న హైదరాబాద్‌ను, ఒక్క నియోజకవర్గం ఉన్న వనపర్తిని కూడా గత ప్రభుత్వం జిల్లాగా చేసిందని విమర్శించా రు. పాలమూరుపై ప్రత్యేక దృష్టి పెడతామని, ప్రాజెక్టులు పూర్తిచేస్తామని స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ చచ్చిన పాము

## రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్

బీఆర్ఎస్ చచ్చిన పాము కారు గారేజ్ నుండి వచ్చే అవకాశం లేదని బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ కి ప్రతిపక్ష హోదా దక్కదన్నారు.

రాష్ట్రాన్ని కాంగ్రెస్ పెను సంక్షోభం లోకి నెట్టబోతుందన్నారు. రేవంత్ రెడ్డి నేల విడిచి సాము చేసిన ఉచితాల్ని , గ్యారంటీ లను ప్రజలు నమ్మలేదు%ా%.అలవి గానీ హామీలు ఇచ్చారన్నారు. అప్పు చేస్తే తప్ప జీతాలు ఇవ్వలేని పరిస్థితి అని ఆయన వ్యాఖ్యానించారు.అన్ని పార్టీల కన్నా ఎక్కువ సీట్లు బీజేపీ గెలుస్తుందని, మోదీని గెలిపించాలని పట్టుదలతో పార్టీలను కాదని మోదీ వైపు మొగ్గుచూపారని పోలింగ్ శాతం కూడా మాకు సానుకూలం అనే భావిస్తున్నామని, రెండు సార్లు అధికారం లో ఉన్న మోదీ పై వ్యతిరేకత కాకుండా సానుకూలత పెరిగిందన్నారు. దేశాన్ని అభివృద్ధి లో ముందుకు తీసుకువెళ్లే సత్తా ఆయనకు ఉందని ప్రజలు విశ్వసించారని, ఓట్లకోసం ఉచితాలు అయన ఇవ్వదని ప్రజలు భావించారన్నారు ఎంపీ లక్ష్మణ్.







# “ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ చైర్మన్ పిడమర్తి రవి జన్మదిన వేడుకలు..

మన సాక్షి గొంతుక /శంషాబాద్

ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి జన్మదినాని పురస్కరించుకొని సోమవారం శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని హుడా కాలనీలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో నిరుపేదలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ... పార్టీ ప్రతిష్ట కోసం నిరంతరం శ్రమిస్తూ అంకితభావంతో కాంగ్రెస్ పార్టీ నేతగా మంచి గుర్తింపు సంపాదించుకున్న వ్యక్తి మాజీ చైర్మన్ పిడమర్తి రవి అని అన్నారు రాబోయే రోజుల్లో మరిన్ని పదవులు పొందాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గుంటి ప్రవీణ్ కుమార్, ఎండి నజురుద్దీన్, జి. శ్రీధర్, శ్రీనివాస్ యాదవ్,రమేష్,శ్రీనివాస్ గౌడ్, రాజు,ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు...

# అభినందనలు తెలిపిన గొట్టిముక్కల వెంకటేశ్వర రావు

మన సాక్షి గొంతుక /కూకట్పల్లి/ప్రతినిధి విఠల్..



మల్కాజ్గిరి పార్లమెంట్,చేవెళ్ల పార్లమెంట్,కూకట్పల్లి నియోజకవర్గం.మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం,ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అభిమానులకు, నాయకులకు కార్యకర్తలకు 2024 సార్వత్రిక ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్న ప్రతిఒక్కరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలిపిన గొట్టిముక్కల వెంకటేశ్వర రావు.కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి,శ్రీ గొట్టిముక్కల వెంకటేశ్వర రావు.కృతజ్ఞతలు తెలిపారు.చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి.చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచిన చేవెళ్ల పార్లమెంట్,121డివిజన్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎంతగానో కృషి చేసిన యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ కాంగ్రెస్ తదితర సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కష్టపడిన ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు..

# రైలు కిందపడి యువకుడి బలవన్మరణం

వరంగల్ జిల్లాలో రైలు కిందపడి ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన జిల్లా సంగెం మండల పరిధిలోని చింతపల్లి రైల్వే గేటు సమీపంలో చోటుచేసుకుంది.కుంటపల్లి గ్రామానికి చెందిన కలకొండ మహేందర్ మంగళవారం రైలు పట్టాల కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఘటన జరిగిన ప్రాంతంలో అతడి తల, మొండం వేరు వేరు భాగాలుగా పడి ఉన్నాయి. ప్రమాదం జరిగిన సమయంలో మహేందర్ ఒంటిపై జీన్స్ పాయింట్, షర్ట్ ధరించి ఉన్నాడు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.





# 11 ఏళ్ల వివాహ బంధం.. ఫట్

సంగీత దర్శకుడు, నటుడు జీవీ ప్రకాశ్ కుమార్, గాయని సైంధవి తమ 11 ఏళ్ల వివాహ బంధానికి స్వస్తి పలికారు. తాజాగా ఈ జంట విడాకులు తీసుకుంది. ఈ మేరకు వారు సోషల్ మీడియాలో ఒక ప్రకటన విడుదల చేశారు. ఎంతో ఆలోచించి చివరికి విడిపోవాలని నిర్ణయించుకున్నట్లు వారు ప్రకటించారు. కాగా, ప్రకాశ్, సైంధవి 2013లో ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి కూతురు అన్వీ ఉంది. "ఎంతో ఆలోచించి సైంధవి, నేను 11 ఏళ్ల వివాహ బంధానికి వీడ్కోలు చెప్పాలని నిర్ణయించుకున్నాం. మానసిక ప్రశాంతత, ఇద్దరి జీవితాల్లో మెరుగుకోసం ఒకరికొకరం పరస్పర గౌరవంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. ఈ నిర్ణయం ఇద్దరికీ మంచిదని నమ్ముతున్నాం. మా నిర్ణయాన్ని మీడియా మిత్రులు, అభిమానులు అర్థం చేసుకుంటారని అనుకుంటున్నాం. మా ప్రైవసీని గౌరవిస్తారని ఆశిస్తున్నాం" అని తమ ప్రకటనలో పేర్కొన్నారు. అస్కార్ అవార్డు గ్రహీత, ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహ్మాన్ మేనల్లుడు అయిన జీవీ ప్రకాశ్ కుమార్ తమిళ్‌తో పాటు తెలుగులో పలు హిట్ చిత్రాలకు మ్యూజిక్ అందించారు. 'అసురన్', 'సురరై పోట్రు' (ఆకాశమే నీ హద్దు), 'యుగానికి ఒక్కడు', 'రాజా రాణి' వంటి తమిళ సినిమాలకు బాణీలు అందించారు. అలాగే తెలుగులో 'డార్లింగ్', 'ఉల్లాసంగా ఉత్సాహంగా', 'ఒంగోలు గిత్త', 'జెండాపై కపిరాజు', 'ఎందుకంటే ప్రేమంటా', 'రాజాధిరాజా' చిత్రాలకు సంగీతం అందించారు. ఇక హీరోగా 15 మూవీలలో నటించారు.

# బాలీవుడ్‌లో అనన్య ఎంట్రీ

టాలీవుడ్ యంగ్ హీరోయిన్ అనన్య గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు.. జూనియర్ ఆర్టిస్ట్ గా ఎంట్రీ ఇచ్చిన ఈ అమ్మడు తన టాలెంట్ తో హీరోయిన్ గా రాణిస్తుంది.. పలు సినిమాల్లో నటించిన ఈ అమ్మడుకు హీరోయిన్ గా స్కోప్ ఉన్న సినిమాలు తన ఖాతాలో పడలేదు.. కానీ రీసెంట్ గా వచ్చిన తంత్ర సినిమా మాత్రం మంచి హిట్ ను అందించింది.. ఈ జోష్ తో ఇప్పుడు మరో క్రేజీ ప్రాజెక్టు ను అందుకుందని వార్తలు వినిపిస్తున్నాయి.. బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. బాలీవుడ్ లోకి ఈ అమ్మడు ఎంట్రీ ఇవ్వడం ఏంటి అని ఆలోచిస్తున్నారుగా... అవును మీరు విన్నది నిజం.. కానీ హీరోయిన్ గా కాదు రైటర్ గా ఎంట్రీ ఇచ్చేసిందట.. 'మల్లేశం' సినిమా డైరెక్టర్ రాజ్ రాచకొండ తీసిన హిందీ సినిమా '8 ఏఎం మెట్రో' సినిమా కథకు తన సహకారం అందించిందట.. ఈ విషయాన్ని స్వయంగా ఆమె చెప్పుకొచ్చింది.. ఆ సినిమా ప్రస్తుతం జీ 5లో స్ట్రీమింగ్ అవుతోంది. కాగా.. ఈ సినిమా మొదట్లో.. అనన్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఒక స్లైడ్ ఉంది. మొత్తానికి అనన్య బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చేసింది.. ఇక సినిమాల విషయానికొస్తే.. రీసెంట్ గా తంత్ర సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా మంచి టాక్ ను అందుకుంది..ఇక 'పొట్టేల్' తో మరో సారి ప్రేక్షకుల ముందుకు రానుంది.



## పాలక్ తివారీ..
# గ్లామర్ డోస్



పాలక్ తివారీ.. బాలీవుడ్ టీవీ సీరియల్ సీనియర్ నటి శ్వేతా తివారీ కుమార్తెగా సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. ఇప్పటి వరకు రెండే రెండు సినిమాల్లో యాక్ట్ చేసినా.. ప్రత్యేక గుర్తింపు మాత్రం సంపాదించుకుంది. సినిమాల రిజల్ట్ పక్కన పెడితే.. యాక్టింగ్ తో మంచి ప్రశంసలు అందుకుంది ఈ అమ్మడు. చెప్పాలంటే.. అందం, అభినయంతో తల్లికి మించి సినీ ఇండస్ట్రీలో అలరిస్తోంది పాలక్ తివారీ. మూడేళ్ల క్రితం హార్డీ సంధు మ్యూజిక్ వీడియో 'బిజిలీ బిజిలీ'తో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది పాలక్ తివారీ. 2022లో మాంగ్తా హై క్యా అనే మరో మ్యూజిక్ వీడియోలో నటించింది. గత ఏడాది కండల వీరుడు సల్మాన్ ఖాన్ ఫ్యామిలీ ఎంటర్టెనర్ కిసీ కా భాయ్ కిసీకి జాన్ సినిమాతో సిల్వర్ స్క్రీన్ పై తొలిసారి మెరిసింది. ఆ మూవీలో వెంకటేష్, జగపతి బాబు, పూజా హెగ్డే, షెహనాజ్ గిల్ లతో పాటు కీలక పాత్ర పోషించింది పాలక్. అయితే కిసీ కా భాయ్ కిసీ కి జాన్ మూవీ బాక్సాఫీస్ వద్ద సరిగ్గా ఆడకపోయినా.. ఈ అమ్మడి నటనకు మంచి ప్రశంసలు లభించాయి. ఆ తర్వాత సంజయ్ దత్ తో కలిసి సెకండ్ మూవీ చేసింది. హారర్ కామెడీ ఫిల్మ్ 'ది వర్జిన్ ట్రీ'లో నటించింది. ఇటీవల యూఎస్ పోలో అసోసియేషన్ కు భారతీయ మహిళల దుస్తుల బ్రాండ్ అంబాసిడర్ గా నియమితులైంది. తొలి లేడీ అంబాసిడర్ గా రికార్డ్ క్రియేట్ చేసింది. ప్రస్తుతం అవకాశాలు కోసం ఎదురుచూస్తున్న పాలక్ తివారీ.. అప్పుడప్పుడు ప్రైవేట్ పార్టీస్ లో మెరుస్తుంటోంది. టైట్ ఫిట్ డ్రెస్సులు వేసుకుని అందరి దృష్టి తనవైపు తిప్పుకుంటుంది. ఈవెంట్ లో స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తుంటోంది. మరోవైపు, సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తుంటోంది. సెగలు పుట్టించే పోజులను తన ఫ్యాన్స్ తో పంచుకుంటూ ఉంటోంది. ఆఫర్స్ కోసం వేరే లెవెల్ లో అందాలు వడిస్తోంది. తాజాగా కొత్త పిక్స్ షేర్ చేసింది పాలక్ తివారీ. క్రేజీ స్కర్ట్ లో హొయలు ఒలికిస్తోంది. ఎద అందాలతో కవ్విస్తోంది. నెట్టింట కుర్రాళ్ల మతులు పోగుడుతోంది. స్కిన్ షోతో ఫిదా చేస్తోంది. నవ్వుతోనే అందరినీ మాయ చేస్తోంది. అయితే పాలక్ కొత్త పిక్స్ చూసిన నెటిజన్లు.. గ్లామర్ డోస్ రోజురోజుకు పెరిగిపోతుందని అంటున్నారు.



# అందమే ఆమె ఐశ్వర్యం

• ఐశ్వర్య మీనన్

తెలుగు, తమిళ్, మలయాళం కన్నడ భాషల్లో నటించి ముద్దుగుమ్మ ఐశ్వర్య మీనన్. తమిళ సినిమా కాదలిల్ సోదప్పువదు ఎప్పడి సినిమాతో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఐశ్వర్య మీనన్ తెలుగు లో లవ్ ఫెయిల్యూర్ లో కనిపించి అందరి దృష్టిని ఆకర్షించింది. తెలుగు లో ఖిలాడీ సినిమాతో చాలా కాలం తర్వాత రీ ఎంట్రీ ఇచ్చింది. అయితే అదృష్టం కలిసి రాకపోవడంతో ఆ సినిమా నిరాశ పరిచింది. దాంతో మళ్లీ తెలుగు లో ఈ అమ్మడికి ఆఫర్లు రాలేదు. అయినా కూడా ఏమాత్రం తగ్గకుండా సోషల్ మీడియా ద్వారా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తుంది. కన్నడ , తమిళ భాషల్లో వరుసగా సినిమా ఆఫర్లు దక్కించుకుంటున్న ఈ అమ్మడు ముందు ముందు మళ్లీ తెలుగు లో నటించాలని కోరుకుంటున్నట్లుగా ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. తాజాగా నెట్టింట ఈ ఫోటోలను షేర్ చేయడం ద్వారా ఐశ్వర్య మీనన్ వార్తల్లో నిలిచింది. ప్రకృతి అందాల మధ్య అందమైన ఐశ్వర్య మీనన్ అందంను చూస్తూ ఉంటూ చూపు తిప్పనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందగత్తెకు తెలుగు లో ఆశించిన ఆఫర్లు రాకపోవడం విడ్డూరం అనేది కొందరి అభిప్రాయం.



# టాలీవుడ్‌పై అమ్మడి కన్ను

ఆయేషా ఖాన్.. కుర్రాళ్ల క్రష్ లిస్ట్ లోకి ఇటీవల చేరింది ఈ ముద్దుగుమ్మ. ముంబైలో పుట్టిన ఆయేష.. బుల్లితెరపై జూనియర్ ఆర్టిస్ట్ గా తన కెరీర్ ను స్టార్ట్ చేసింది. బాలవీర్ రిటర్న్స్ తో మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఆ తర్వాత తనకు వచ్చిన అవకాశాలను అస్సలు మిస్ చేసుకోకుండా అందుకుంటూ దూసుకుపోతోంది. హిందీ బిగ్ బాస్ షోతో ఫుల్ క్రేజ్ తెచ్చుకున్న ఈ బ్యూటీ.. టాలీవుడ్ లో ఇప్పుడు మంచి ఆఫర్లు దక్కించుకుంటోంది. అయితే ముఖచిత్రం సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఆయేష.. టాలీవుడ్ పై ఫుల్ ఫోకస్ పెట్టింది. ఇటీవల ఏం భీమ్ బుష్ సినిమాలో ప్రియదర్శికి జోడీగా నటించి మంచి మార్కులు కొట్టేసింది. ఇక సోషల్ మీడియాలో ఈ అమ్మడు సందడి మాములుగా ఉండదు. ట్రెండింగ్ సాంగ్స్ కు రీల్స్ చేస్తూ ఓ రేంజ్ లో ఫాలోవర్స్ పెంచుకుంటోంది. మెసేజ్ ఓరియంటెడ్ వీడియోలు కూడా పోస్ట్ చేస్తుంటోంది. శారీల్లో అందాల ఆరబోస్తూ నెటిజన్లు క్లీన్ బౌల్డ్ చేస్తోంది. సెగలు పుట్టించే పిక్స్ ను షేర్ చేస్తుంటోంది. తాజాగా కారులో దిగిన ఫోటోలను పోస్ట్ చేసి ట్రెండింగ్ లోకి వచ్చింది. లావెండర్ కలర్ షైనింగ్ టైట్ ఫిట్ డ్రెస్ లో మెరుపులు మెరిపించింది ఆయేషా ఖాన్. ఓ అవార్డు అందుకున్నట్లు క్యాప్షన్ ఇచ్చింది. ఆ అవార్డును పట్టుకుని క్రేజీగా పోజులిచ్చింది. సింగిల్ హ్యాండ్ డ్రెస్ లో వేరే లెవల్ లో స్కిన్ షో చేసింది. ఎద అందాలతో కుర్రాళ్లను కిక్కిచ్చేలా కూర్చుంది. మొత్తానికి ఆమె పిక్స్ ఇప్పుడు నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి.